విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ | శనివారం 31 మే 2025 | పేజీలు : 6 వెల : 2.00



## అధిక లాభాల ఆశ చూపి వందల మందిని

# బురిడీ కొట్టించింది ఓ సంస్థ




హైదరాబాద్ లో మరో మోసం వెలుగులోకి వచ్చింది. అధిక లాభాల ఆశ చూపి వందల మందిని బురిడీ కొట్టించింది ఓ సంస్థ కస్టమర్లకు అధిక లాభాల ఆశ చూపి ఏకంగా 150 కోట్లు కాజేసి రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది సంస్థ.కుత్బుల్లాపూర్ పరిధిలోని జీడిమెట్ల, చింతల్ లో ఈ ఘరానా మోసం బయటపడింది. పెంగ్విన్ సెక్యూరిటీ అనే సంస్థ పేరిట బాండ్ ల రూపంలో కస్టమర్లను మోసం చేసింది. ఇన్వెస్ట్ చేసిన రూపాయలకు అధిక వడ్డీతో ఇస్తామని ఆశ చూపించి 1500మంది కస్టమర్ల నుంచి దాదాపు రూ. 150 కోట్లు కొల్లగొట్టిరాత్రికి రాత్రే బిచానా ఎత్తేశారు కంపెనీ నిర్వాహకులు. మోసపోయామని గ్రహించిన బాధితులు కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.ఈ మధ్య ఆన్ లైన్ లో మోసాలు, ఉద్యోగాల పేరుతో లక్షలు దండుకోవడం..అధిక వడ్డీల పేరుతో డబ్బులు కాజేయడం వంటి ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో భారీగా మోసపోతున్నారు బాధితులు. అమాయకులే లక్ష్యంగా అందినకాడికి దోచుకుని పరారవుతున్నారు కేటుగాళ్లు.

# జూన్ మాసం వచ్చిందంటే వారిలో టెన్షన్




పాఠశాలలు మొదలవుతుంది అంటే తల్లిదండ్రులకు టెన్షన్ మొదలయ్యే సందర్భాలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు అప్పులు చేయడానికి కూడా వెనకాడరు. అందుకే జూన్ మాసం వచ్చిందంటే వారిలో టెన్షన్ మొదలవుతుంది. ఒకటో తారీఖు అంటే ప్రతినెలా సామాన్య కుటుంబాలకు ఇబ్బందిగానే ఉంటున్నా జూన్ మాసంలో మాత్రం ఇంకాస్త భయాన్ని కలిగిస్తుంది. ఇంటి బడ్జెట్‌కు తల్లిదండ్రుల కసరత్తు మొదలైంది. జూన్ మాసం వస్తుందంటేనే తల్లిదండ్రులు హడలిపోతారు. ప్రతి కుటుంబంపై జూన్ మాసంలో రూ 50 వేల నుంచి రూ లక్ష వరకు బడి ఖర్చులు ఉంటాయి. మరో 15 రోజులు మాత్రమే పాఠశాలలకు సెలవులు మిగిలి ఉన్నాయి. పాఠశాలలు తెరుచుకోవడానికి ముందే విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ సహా కొనుగోలు చేయడంతో పాటు ఫీజుల మోతను ఎదుర్కోవడానికి తల్లిదండ్రుల్లో దడ మొదలైంది. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల మోత మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్‌ను తలకిందులు చేస్తుంది. కళాశాలలు, పాఠశాలల్లో ఫీజులు కూడా భారీగా పెంచారు.జూన్ మాసంలో విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందటేనే ప్రతి ఇంటిలో ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్‌కు టర్మ్‌ఫీజులు, రవాణా, ఇతర ఖర్చులు కలిపితే రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు అవుతుంది. కార్పొరేట్ స్థాయికి వెళ్తే రూ.లక్ష వరకు ఖర్చు అవుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోకి కార్పొరేట్ పాఠశాలలు కూడా రావడంతో పిల్లల చదువుల కోసం మధ్య తరగతి కుటుంభాలు కూడా మొగ్గు చూపుతున్నారు. ఇంజనీరింగ్ చదువాలంటే కూడా కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ మినహాయించిన కళాశాలల ఫీజులు లక్షల్లోనే ఉన్నాయి. మరోవైపు హాస్టల్ ఫీజులు అదనపు భారం ఉంటాయి. ప్రైవేటు పాఠశాలల్లో స్కూల్ ఫీజులు వేలల్లో ఉన్నాయి. దీనికి తోడు ఈవెంట్స్ పేరుతో అదనపు వసూళ్లు కూడా ఉన్నాయి. పుస్తకాలతో పాటు బ్యాగ్‌లు టిఫిన్ బాక్సుల రేట్లు కూడా మండిపోతున్నాయి.ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులకు బస్సు, యూనిఫాం, బెల్ట్, బ్యాడ్జి, టై, ఐడీ కార్డు, డైరీ, పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ఫీజులు.. ఇలా అన్నింటికి వేలల్లోనే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా కేవలం పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు ఇస్తుండగా, మిగతా నోటు బుక్కులు, ఇతర వాటికి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది.

## కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధుల

# బృందం రాష్ట్రంలో పర్యటన




తెలంగాణా లో స్థానిక సంస్థల, పురపాలక సంఘాలు ఎన్నికల నిర్వాణకు ఏర్పాట్లపై సమీక్ష. ఈ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రతినిధుల బృందం రాష్ట్రంలో పర్యటిస్తున్నది. ఈసీఐ ముఖ్య కార్యదర్శి మహ్మద్ ఉమర్, కార్యదర్శి నవీన్కుమార్, సెక్షన్ ఆఫీసర్ రవీందర్కుమార్ తదితరులు ఈ బృందంలో ఉన్నారు. జూన్ 1వ తేదీ వరకు వీరు రాష్ట్రంలో పర్యటిస్తారు. దానిలో భాగంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సీ సుదర్శన్రెడ్డితో ఈ బృందం సభ్యులు భేటీ అయ్యారు. గ్రామ పంచాయతీ, ఎమ్పీటీసీ, జెడ్పీటీసీ, పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు. ఓటర్ల జాబితా తయారీ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎమ్)తో పాటు ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికలను స్వేచ్ఛగా, స్వతంత్రంగా జరిగేలా ఏర్పాట్లు ఉండాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఈ సందర్భంగా సీఈఓ సీ సుదర్శన్రెడ్డి తెలిపారు. కేంద్ర బృందం నాలుగు రోజుల క్షేత్రస్థాయి పర్యటనల్లో భాగంగా శనివారం పలు జిల్లాల ఎన్నికల ప్రధానాధికారులతో భేటీ కానున్నారు. ఆయా ఏర్పాట్లను పరిశీలించి, పూర్తిస్థాయి నివేదికను ఈసీఐకి అందచేస్తామని బృందం ప్రతినిధులు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై కొరడా

## గృహ ప్రవేశం చేసిన రోజే ఓ ఇల్లును కూల్చివేత




ఆక్రమించింది ఎంతటివారైనా వదలడం లేదు. ఆక్రమ నిర్మాణాలను కూల్చేస్తున్నారు. మే 30న గృహ ప్రవేశం చేసిన రోజే ఓ ఇల్లును కూల్చేశారు రెవెన్యూ అధికారులు.సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పరిధిలోని 947 సర్వే నెంబర్ లో ఇవాళ అక్రమ నిర్మాణాల కూల్చివేశారు అధికారులు. పోలీసుల బందోబస్తు మధ్య రెవెన్యూ, ఇరిగేషన్ మున్సిపల్ శాఖల సంయుక్తంగా కూల్చివేతలు చేపట్టారు. ఈ రోజే గృహప్రవేశం అయిన ఇంటిని సైతం కూల్చివేశారు అధికారులు. ప్రభుత్వ భూమిలో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా..వాళ్లు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు. హైదరాబాద్ లోనూ ఆక్రమ నిర్మాణాలు నేలమట్టంచేస్తోంది హైడ్రా. ప్రతి సోమవారం స్థానికుల నుంచి అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల కబ్జాకు సంబంధించిన ఫిర్యాదులు తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటోంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA






# క్రీడాకారులకు క్రీడ దుస్తులు పంపిణీ...




**ఇల్లంతకుంట మే 30 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నటువంటి సందర్భంగా శుక్రవారం రోజున క్రీడాకారులకు ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన ఫ్రెష్ చికెన్ సెంటర్ నిర్వాహకులు చేరాల వంశీ క్రీడా దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు అవసరమేనని,క్రీడలతో కుటుంబంతోపాటు దేశ కీర్తిని నలుదిశల చాటవచ్చని,క్రీడల అవశ్యకత గురించి తెలియజేశారు.క్రీడారంగంలో రాణిస్తూ నిత్య అభ్యాసకులుగా క్రీడలపై ఆసక్తి కలిగించే నైపుణ్యాన్ని చాటాలన్నారు.క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడైనా అందిస్తానని తెలిపారు.అనంతరం వేసవి శిక్షణ నిర్వాహకులు,క్రీడాకారులకు సొంత ఖర్చులతో దుస్తులు అందిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న వంశిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పి.ఈ.టీ లు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట వే 30 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో శుక్రవారం రోజున యువజన కాంగ్రెస్ మానకొండూరు నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులతో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఆయన ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో జీవించాలని దేవుడిని ప్రార్థిస్తూ.కాంగ్రెస్ పార్టీలో జిల్లాస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఎదిగిన నేతగా అటు ప్రభుత్వంలో చేస్తున్నటువంటి అనేక సంక్షేమ పథకాల అమలులో శ్రీధర్ బాబు వారిది ముఖ్యపాత్ర అని అన్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకట్,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి బాల పోచయ్య,మాజీ ఎంపిటిసి సభ్యులు కరివేద కరుణాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం,మండల ఫిషరీస్ చైర్మన్ జెట్టి మల్లేశం,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమాల్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బదుగు లింగం,గౌడుగు నర్సయ్య ముదిరాజ్,నవీన్ రెడ్డి,గూడ నరేందర్ రెడ్డి,జుట్టు నగేష్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి ఒగ్గు మధు,గంగం అనిల్ కుమార్,యాన నిఖిల్,వొళ్ళల వెంకటేశం,ఆంజినేయులు,బాబు,పర్శరాములు,రాజు,సోషల్ మీడియా కన్వీనర్ సాయి వర్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ధైర్యాన్ని కలిగించాటానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు



**–పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్..**

**హనుమకొండ మే30(మనవార్త ప్రతినిధి):** ప్రజలకు ధైర్యాన్ని కలిగించాటానికే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.శుక్రవారం హన్మకొండ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు.వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్ని జెండా ఊపి ఈ కవాతు ప్రారంభించారు.హన్మకొండ బస్టాండ్, బ్రాహ్మణ వాడ, అలంకార్ జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా అశోక జంక్షన్ వరకు ఈ కవాతు కొనసాగినది. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరరేట్ పరిధిలో ఏడు రోజుల పాటు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కవాతు నిర్వహించడం జరుగుతుందని. ఈ కవాతు ముఖ్య ఉద్దేశం ఎలాంటి అల్లర్లు, మత ఘర్షణ లు తలెత్తిన తక్షణమే స్పందించి స్థానిక పోలీసులకు సహకారం అందిస్తూ ప్రజలకు ప్రజలకు శాంతి భద్రతలపై భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ కవాతు నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఆర్. ఏ. ఎఫ్ డిప్యూటీ కామాండెంట్ సరస్వతి, హన్మకొండ ఏసీపీ నర్సింరావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్ స్పెక్టర్లు సతీష్,రవికుమార్, సత్యనారాయణ రెడ్డి తో పాటు ట్రాఫిక్, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 'లవకుశ యక్షగానం' నాటక ప్రదర్శన

**మల్యాల, మే 30 (మన వార్త ప్రతినిధి)**

మల్యాల కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ నాటక కళామండలి వారిచే "లవకుశ యక్షగానం" అనే నాటకాన్ని ప్రదర్శింపజేయనున్నారు. స్థానిక పోచమ్మ వాడలో జూన్ 4 నుంచి 5 వరకు రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభంకానుంది. కనుమరుగవుతున్న ఇలాంటి గొప్ప ఆధ్యాత్మిక కళలను వెలికి తీసి నేటి తరానికి తెలియపరుచడానికే నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళామండలి నిర్వాహకులు పన్నాటి సంతోష్, రాగుల రవీందర్, బండారి అశోక్ కోరారు.

# కొండగట్టు అంజన్నకు కోటి రూపాయల ఆదాయం



**మల్యాల, మే 30 (మన వార్త ప్రతినిధి)**

మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ లలిత సేవా ట్రస్ట్ వారిచే 24 రోజులకు గాను, 12 హుండీలను లెక్కించగా ఆలయానికి రూ. 1,00,95,392 ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. హుండీలో వచ్చిన విదేశీ నోట్లు 44 తో పాటు, మిశ్రమ బంగారం, వెండి బ్యాగులో వేసి సీల్ చేసి తిరిగి అదే హుండిలో భద్రపరిచామన్నారు. కార్యక్రమంలో రాజమొగిలి, రామకృష్ణ, కపిందర్, సునీల్ కుమార్, చంద్రశేఖర్, హరిహరనాథ్,ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ఆక్సిడెంట్స్ నివారణ కోసం శాశ్వత పరిష్కారంగా...



**–రైల్వే అధికారులతో ఈటల రాజేందర్ సమీక్ష..**

**మల్కాజ్గిరి జిల్లా మే30 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అత్యధిక రైల్వే లైన్లు రైల్వేస్టేషన్లో ఉన్నాయి. దేశం నాలుగు మూలకు వెళ్లే రైళ్లు ఈ ప్రాంతం కూడా అనే ప్రయాణిస్తున్నాయి. రైలు పట్టాలు దాటుతూ ప్రతి ఏడు మండలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ మరణాలకు శాశ్వత పరిష్కారం కోసం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రైల్వే అధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. సికింద్రాబాద్లో నిర్వహించిన ఈ సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. పలు నిర్ణయాలు తీసుకున్నారు అవసరం ఉన్న ప్రతి చోట రైల్వే అండర్ పాస్ ఫుడ్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని కోరారు. ముఖ్యంగా మనుషులు దాటడానికి ఎక్కువ సంఖ్యలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని సూచించారు. ఇవి లేకపోవడం వలనే పట్టాలు మీద నుండి దాటుతూ చనిపోతున్నారు రైలు సంఖ్య పెరగడం. రైల్వే స్పీడ్ పెరగడం స్పీడ్ అంచనా వేయలేక మునుపటి లెక్కనే దాటేస్తామని అతి విశ్వాసంతో రైలు కింద పడుతున్నారు. సెల్ఫోన్ మాట్లాడుతూ రైళ్లను చూసుకోక పోవడం చెవులలో ఇయర్ ఫోన్ పెట్టుకొని పాటలు వింటూ హారన్ కొట్టిన వినకపోవడం వంటి కారణాలవల్ల మరణాలు సంఖ్య పెరుగుతుంది. ఈ బ్రిడ్జిలు సరిపోవని నిర్మాణం చేసిన తర్వాత యాక్సిడెంట్ నివారణ కోసం శాశ్విత పరిష్కారంగా రైల్వే ట్రాక్ ప్రక్కన ఫెన్సింగ్ వేయాలని కూడా ఈటల రాజేందర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు లేకపోయినా రైల్వే కేంద్రం నిధులతో ఈ పనులు పూర్తి చేయాలని సూచించారు. నెల రోజులలో జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న రైల్వే స్టేషన్లపై పూర్తిస్థాయి స్టడీ నిర్వహించి రిపోర్టు ఇస్తామని అధికారులు తెలిపారు కేంద్ర మంత్రి నుంచి కూడా తగినంత నిధులు తీసుకురావాలని అభ్యర్థన చేశారు. కచ్చితంగా తీసుకురావడానికి కృషి చేస్తానని ఈటెల రాజేందర్ తెలిపారు ఫతేనగర్ లో 40 ఏళ్ల క్రితం నిర్మించిన ఆర్ఓబి ఎక్కి దిగడానికి మెట్లు కట్టారు. ఆ మెట్లు కూలిపోయి ఇద్దరు జార?ండ్ వాసులు తీవ్రంగా గాయపడ్డారు. పేరుకే ఫతేనగర్ రైల్వే కానీ ఫతేనగర్ వైపు కనీసం టికెట్ కౌంటర్ కూడా లేదు గేటు కూడా బంద్ చేసి పెట్టారు. దీనివల్ల వేల మంది ఇబ్బందులు పడుతున్నారు దీనిపై డిఆర్ఓ తో పాటు సేఫ్టీ ఆఫీసర్ ఇతర రైల్వే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాను. వెంటనే ఐరన్ మెట్లు నిర్మాణం చేయాలని కోరాము గేటు ఓపెన్ చేయాలని కోరాము అని ఇటల రాజేందర్ మీడియాకు తెలిపారు. రైల్వే వేగన్లు కోచులు నిలిపి ఉన్న ప్రాంతాల నుంచి వస్తున్న నీటితో పలు ప్రాంతాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. నాలా నిర్మాణం చేయాలని కార్పొరేటర్ దీపిక రిప్రజెంటేషన్ ఇచ్చారు. రైల్వే పరిధిలో తప్ప బయట నిర్మాణం చేయలేమని అధికారులు చెబుతున్నారు తున్నారు దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి రైల్వే అధికారులతో సమన్యాయంగా పనిచేసే నాలా నిర్మాణం కోసం తగు చర్యలు తీసుకుంటామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. వినాయక్ నగర్ సఫిల్గుడా అల్వాల్ మల్లారం వెంకటాపురం ప్రాంతాలలో ఆర్ యు బి. ఆర్ఓబి నిర్మాణం కోసం 90% సమస్యలు పరిష్కారం అవుతున్నాయని. కావున త్వరలో వీటన్నిటికీ భూమి పూజ చేసేందుకు పనులు ప్రారంభిస్తామని ఈటల రాజేందర్ తెలిపారు. సికింద్రాబాద్ డివిజన్ డిఆర్ఓ బ్రితేష్ కుమార్ జైన్. సౌత్ సెంట్రల్ రైల్వే సిఆర్పిఎఫ్ ఎస్పి అరోమాసింగ్. సీనియర్ డిసీఏ. సీనియర్ కోఆర్డినేటర్ రామారావు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ నెంబర్ నర్మదా.కంటోన్మెంట్ కార్పొరేటర్ దీపికా. తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర,కేంద్ర, ప్రభుత్వాలు సమన్వయంతో చట్టబద్ధంగా బీసీలకు 42 శాతం

# రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలు జరపాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి



**–పొలాస నరేందర్ అధ్యక్షులు, బీసీ సాధికారిత సంఘం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా...**

**వేములవాడ , మే 30 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

స్థానిక సంస్థలలో బీసీలకు చట్టబద్ధంగా,శాస్త్రీయంగా,సంపూర్ణంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలు జరిపించడంలో స్పష్టత ఏర్పడక పోవడంతో గత 15 మాసాల నుండి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం లేదని,ఎన్నికల నిర్వహణలో తీవ్ర జాప్యం వలన, గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయడం లేదని, నిధులు విడుదల చేయక పోవడంతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కరువగుచున్నాయని,గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడి ,గ్రామాలు అందాకారంగా మారుచుండేనని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తన ఆవేదనను వ్యక్తపరిచారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని ఏర్పాట్లు చేస్తున్నట్లు పత్రికల్లో పలు వార్తలు రావడం జరుగుచుండేనని,ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికలు నిర్వహిస్థామని హామీ ఇచ్చి ,ఇచ్చిన హామీ మేరకు కులగణన సర్వేను చేపట్టి,42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, అసెంబ్లీలో తీర్మానం చేసి,గవర్నర్ ఆమోదంతో, కేంద్ర ప్రభుత్వం ఆమోదం కొరకు పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నదన్నట్లుగా,రిజర్వేషన్ బిల్లులు ఆమోదం పొందకుండా ,ఉలుకు పలుకు లేకుండా ఉండేనని నరేందర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయంగా,చట్టబద్ధంగా కులగణన చేపట్టలేదని, కులగణన చేపట్టే అధికారం రాష్ట్ర ప్రభుత్వంకు లేదని , స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4),16(4) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉన్నదని,రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్తో సంబంధం లేకుండా, రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలే అమలు చేసుకునే అధికారం ఉన్నదని,కేంద్ర ప్రభుత్వంకు చెందిన నేతలు స్పష్టంగా చెబుతున్నారని,అసలు రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అధికారం ఉన్నదా లేదా,ఉంటే రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని,అధికారం లేకుంటే కేంద్ర ప్రభుత్వంపై అఖిలపక్షంతో ఒత్తిడి తెచ్చి ఒప్పించి,మెప్పించాలని,తమిళనాడు తరహాలో రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధంగా , 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ, ఎన్నికలు నిర్వహించాలని ,ఎన్నికల జాప్యంతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కుంటు పడుచుండేనని,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో ,గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని 42 శాతం బీసీ రిజర్వేషన్లతో త్వరగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను పొలాస నరేందర్ కోరారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



**చిన్న శంకరంపేట మే 30(మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలంలో జూన్ మూడవ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, 17 రెవెన్యూ గ్రామాలు, 31గ్రామపంచాయతీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, రైతులు ఏవైనా భూ సమస్యలు ఉంటే గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు చేసుకోవాలని, విచారణ చేపట్టి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని, రైతులు గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# సముద్రలింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ



**గంభీరావుపేట. మే. 30 మన వార్తా ప్రతినిధి.**

లబ్దిదారులతో మండల అభివృద్ధి అధికారి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు,ఇండ్లు త్వరితగతిన నిర్మాణం పనులు చేపట్టాలని ఇండ్లు 400 చదరపు అడుగులు నుండి 600 చదరపు అడుగులు మించకుండా నిర్మించుకోవాలని,ఇసుకకు ఫ్రీ అనుమతి ఇవ్వడం జరుగుతుందిని,జాన్ 30వ,తేదీ వరకు పనులు ప్రారంభించని వారి పేర్లు తొలగించి వారి స్థానంలో క్రొత్త వారికి మంజూరు ఇవ్వడం జరుగుతుందని, ముగ్గులు పోసుకొనేటప్పుడు పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీకి చమాచారం ఇచ్చి వారు తీసుకునే పోటోకు సహకరించి,మీ బ్యాంకు అకౌంట్ జిరాక్స్ పేపర్ ఇచ్చి మీ పేరును బిల్లు అనుమతి నమోదులో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియచేయడం జరిగింది,5గురు ముహూర్తంచేయడం,ఇద్దరు ముగ్గులు పోయడం జరిగింది, ఇట్టి సమావేశంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ , మాజీ సర్పంచ్ పూజం భూమరాజు,కూరేల్లి రామచంద్రం, మోతే భాగ్యలక్ష్మి, ఎర్ర కావేరి,బానోత్ ప్రవీన్ నాయక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్,లబ్ధి దారులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ కి ఆత్మీయ సన్మానం




**గంభీరావుపేట. మే 30 మనవార్త ప్రతినిధి.**

గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కోడె రమేష్ ను సన్మానించిన గజ సింగవరం బిజెపి నాయకులు ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో ప్రజా సమస్యలపై స్పందిస్తూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొని కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుంద చెప్పడానికి నా పదవి నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి బిజెపి నాయకుల అందరితో కలిసికట్టుగా మామేకమై ముందుకు వెళ్తాం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లెందర్ సంతోష్ విశ్వకర్మ, బొంత దేవ రెడ్డి, దొమ్మట శేఖర్, జజ్జరి విక్రాంత్, దుంపటి వెంకటేష్, జజ్జరి నరేష్, జజ్జరి మధు డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ కి ఆత్మీయ సన్మానం




**గంభీరావుపేట. మే 30 మనవార్త ప్రతినిధి.**

గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కోడె రమేష్ ను సన్మానించిన గజ సింగవరం బిజెపి నాయకులు ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో ప్రజా సమస్యలపై స్పందిస్తూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొని కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుంద చెప్పడానికి నా పదవి నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి బిజెపి నాయకుల అందరితో కలిసికట్టుగా మామేకమై ముందుకు వెళ్తాం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లెందర్ సంతోష్ విశ్వకర్మ, బొంత దేవ రెడ్డి, దొమ్మట శేఖర్, జజ్జరి విక్రాంత్, దుంపటి వెంకటేష్, జజ్జరి నరేష్, జజ్జరి మధు డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన సదస్సు



**గంభీరావుపేట. మే 30 మన వార్తా ప్రతినిధి.**

మల్లారెడ్డి పేట గ్రామం, గంభీరావుపేట మండలం, సిరిసిల్ల జిల్లా, మల్లారెడ్డిపేట గ్రామంలోని రైతువేదికలో, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, ఉద్యానవన అధికారులు మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. పంటలకు సరైన మోతాదులో యూరియా ఉపయోగించడం, పచ్చిరొట్ట ఎరువులు వాడకం, వర్మి కంపోస్ట్, పశువుల ఎరువు వాడడం, అవసరమైన మొతాదులో రసాయనాల వాడకం, సాగునీటి యాజమాన్యం, కూరగాయల సాగు, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, వేప సంబందిత పురుగుల మందులు వాడటం, పంటమార్పిడి తదితర అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతుల సందేహాలు పంట రకాల పైన, పంటల చీడ పీడల పైన రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. టి. అరుణ్ బాబు, డా. ఎ. శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఎం. డి. సలావుద్దీన్, ఉద్యానవన అధికారి సి హెచ్ లోకేష్, హైస్కూల్ హెడ్ మాస్టర్ జె. వి. నర్సింగరావు, తిరుపతి రెడ్డి, లీడ్ బ్యాంకు కౌన్సిలర్ వెంకట రమణ, వ్యవసాయ విస్తరణాధికారి బి. ప్రవీణ్, కళాశాల విద్యార్థులు సాయి సంవర్ధ్, ప్రగ్య, ఆయిల్ పామ్ క్లస్టర్ ఆఫీసర్ డి. హరీష్ మరియు గ్రామ రైతులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం పైన రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## కర్నాల్ పల్లిలో బడిబాట నిర్వహించిన ఉపాధ్యాయులు



**చేగుంట మే 30 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండలం కర్నాల్ పల్లి ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టబోయిన సత్యనారాయణ ఆధ్వర్యంలో మొదట పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందని ఉచిత పాఠ్య పుస్తకాలను, రెండు జతల ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజన పథకం, విశాలమైన మైదానం, శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉన్నాయని వాటిని వినియోగించుకొని ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మేస్త్రి కుమార్తె వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత దశరథ్
# నాయక్ 21000 ఆర్థిక సాయంతో పాటు పట్టుచీర



**మే 30 మన వార్తా ప్రతినిధి**

**–మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 ఆర్థిక సాయం...**

కడ్తాల్ మండలంలో బాలరాజ్ మేస్త్రి సంఘం అధ్యక్షుడు కుమార్తె కల్పన వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 21000 ఆర్థిక సహాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీర కానుకగా ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అందించారు. ఆయనకు తోడు కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ పేదింటి ఆడపడుచుకు వివాహానికి ఇబ్బంది అయిన ఆదుకోవడానికి తన ట్రస్ట్ ఉందని తెలిపారు. ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేదింటి ఆడపడుచు వివాహానికి ఇబ్బంది వస్తే మేనమామల ఆదుకోవడానికి తానున్నానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ డైరెక్టర్ లయక్ ఆలీ రైతు సమితి అధ్యక్షులు మంగళపల్లి నరసింహ మాజీ వార్డు సభ్యులు రామచంద్రయ్య హెచ్ఆర్ మహేష్ కుమార్ గౌడ్ నాయకులు సాలె పాండు పాండు నాయక్ మహేష్ గౌడ్ అంజి రాజా జగన్ యాదవ్ శంకర్ శ్రీకాంత్ శ్రీను వెంకటేష్ శ్రీను నాయక్ వరికుప్పల కృష్ణ వరికుప్పల వెంకటేష్ బోసు యాదయ్య వరికుప్పల అంజయ్య రేవల్లి యాదయ్య గండికోట నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలు..



**జమ్మికుంట, మే 30( మన వార్త ప్రతినిధి):**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలు జమ్మికుంట లో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జద్ మహమ్మద్ ఆద్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు.అదేవిధంగా బ్లాక్ బి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొలుగురి సదయ్య ఆధ్వర్యంలో స్థానిక శివాలయం లో ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేశారు స్విచ్ పంపిణీ చేసి శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కి జమ్మికుంట పట్టణ మండల తరపున్న జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తండ్రి ఆశయ సాధన కోసం రాజకీయాల్లోకి వచ్చి కుల మతాలకు అతీతంగా అభివృద్ధి పని చేసే గొప్ప నాయకుడు అని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నపుడు మూడు సార్లు మంత్రి గా ప్రజలకు సేవలు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని తగ్యం చేసిన నాయకుడు శ్రీధర్ బాబు అన్నారు.వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, రానున్న కాలంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూడెపు సారంగపాని, జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగురు సదయ్య,టి పి సి సి ప్రచార సభ్యులు సాయిని రవి, పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్,మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్,కౌన్సిలర్ శ్రీపతి నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలీం మహమ్మద్, ముద్దమల్ల రవి ,జమ్మికుంట మండల మాజీ ఉపాధ్యక్షులు పొనగంటి రవీందర్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మరియు ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య , అంబాల శ్రీనివాస్, బుర్ర కుమార్, యాట్ల అశోక్ ,తిరుపతి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్య నవీన్, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ సన్నీ, మైస సురేష్,పాతకాల ప్రవీణ్,హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సన్నీ, రోమల రాజకుమార్, పాతకాల రమేష్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు యూత్ కాంగ్రెస్ రాచపల్లి సాగర్, జావేద్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి వెంకటేష్,సూర్య రెడ్డి, సమ్మయ్య మొలుగూరి, రమేష్,అశోక్, బుర్ర కుమార్ గౌడ్,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## కులం చూడం మతం చూడం ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు



**మే 30 మన వార్తా ప్రతినిధి.**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులకు పట్టాలను అందజేసి అనంతరం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ లక్పతి నాయక్ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ మాజీ ఉప సర్పంచ్ అజీజ్ ఇంద్రమ్మ కమిటీ సభ్యులు బి. నర్సింలు, పులిజాల విష్ణు,తిరుమణి కృష్ణవేణి.కృష్ణయ్యగౌడ్,గ్రామపంచాయతీ సెక్రెటరీ ఏం.శరత్, నాయకులు వి.వెంకటయ్య, బి రవి, మాజీ వార్డ్ సభ్యులు వద్దే పుష్పమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పిఎసి సభ్యులుగా బీర్ల ఆయిలయ్య నియామకం...



**–యాదాద్రి జిల్లాలో బీర్ల ఆయిలయ్యకు పలువురి అభినందనల వెల్లువ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాజకీయ వ్యవహారాల కమిటీ "పిఎసి" సభ్యుడిగా నియామకమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ 22 మంది సభ్యులతో కూడిన పత్రాలను ఢిల్లీలో ఆయన గురువారం రోజు సాయంత్రం మీడియాకు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్యకు పలువురి ప్రశంసలు అభినందనలు తెలిపారు. సందర్భంగా ఆయిలయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏఐసిసి మరో బాధ్యతను అప్ప చెప్పడంతో నాకు మరింత బాధ్యత పెరిగిందని , నా పైన నమ్మకంతో అప్ప చెప్పిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తానని అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటానని , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజలకు చేరువ చేసే దిశగా కృషి చేస్తానన్నారు. జిల్లా ఆలేరు ప్రజలకు అందుబాటులో ఉంటానని , నేను నాయకుడిని కాదు మీ సేవకుడిని నాతో అడిగే పని చేయించుకోవాలని జిల్లా ఆలేరు నియోజకవర్గ ప్రజలను కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

# చిరువ్యాపారుల జీవితాలతో చెలగాటాలొద్దు



**–మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్...**

**హనుమకొండ వేం30(మనవార్త ప్రతినిధి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 డివిజన్ హనుమకొండ చౌరస్తా వద్ద ఉన్న చిరు వ్యాపారుల సముదాయాలను మున్సిపల్, పోలీస్ అధికారులు తొలగించిన నేపథ్యంలో వారిని ఆయన శుక్రవారం కలిశారు.ఈ సందర్భంగా బాధితులు వారితో మాట్లాడుతూ. గత 15 ఏండ్లుగా చౌరస్తాలో చిన్న చిన్న వ్యాపారాలు, కూరగాయలు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్నామని తెలిపారు.ఇటీవల పోలీస్, మున్సిపల్ అధికారులు తమ పొట్టకొట్టారని,వ్యాపార సముదాయాలను కూల్చారని కన్నీటి పర్యంతం అయ్యారు.తమకు న్యాయం చేయాలని గోడు వెళ్లబోసుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదలపై ప్రేమ లేదని , తమ జీవితాలను ఆగం చేసిందని వాపోయారు.పిండి రమేష్ అనే చిరు వ్యాపారి జీవితం ఆగం అయ్యిందని, జీవనోపాధి కోల్పోయామని ఆత్మహత్య చేసుకుని ఎంజీఎం ఆస్పత్రిలో ఉన్నారని బాధిత కుటుంబం వినయ్ భాస్కర్ కి తెలిపారు.మరో మహిళ తన కూతురుతో సహ ఇక్కడ ఏండ్లుగా కూరగాయలు అమ్ముతూ జీవితాన్నివెళ్లదీస్తున్నామని, నేడు రోజు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది. మరో మహిళ అప్పులు తెచ్చి చిన్న వ్యాపారం చేస్తుంటే.కూల్చివేతల కారణంగా అప్పుల పాలమయ్యామని ఆవేదన చెందారు.అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీకి పెద్దలపై ప్రేమ, పేదలపై ప్రతాపం చూపుతోంది.కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకోం.కార్మికులకు అండగా ఉద్యమిస్తాం.కూరగాయలు అమ్మే వారిని జీవితాలను కూల్చుతున్నారు.చిరువ్యాపారుల జీవితాలతో చెలగాటాలొద్దు.చౌరస్తా చిరు వ్యాపారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, వారికి నష్ట పరిహారం అందించాలి.చౌరస్తాలోని వారి అడ్డాను పునరుద్ధరించాలి.కొంత కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు, మున్సిపల్ మేయర్ కాజీపేట నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు ప్రధాన రహదారి వెంట ఉన్న చిరు వ్యాపారుల సముదాయాలను ధ్వంసం చేస్తున్నారు. వారి జీవితాలను చిద్రం చేస్తున్నారు.2014 చిరు వ్యాపారుల చట్టం ఉన్నా.చిరు వ్యాపారుల పొట్టకొడుతున్నారు.చట్టాలపై అవగాహన లేని ప్రభుత్వం పేదల బతుకులను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.18 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగింది.చిరు వ్యాపారులకు న్యాయం జరిగే వరకు గులాబీ జెండా వారికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు.అనంతరం భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్ల బృందం బాధితులతో కలిసి మున్సిపల్ అధికారులకు సమస్యను పరిష్కరించి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మినీ గురుకుల పాఠశాలలో ఖాళీ సీట్లు



**వాజేడు మే 30 మనవార్త**

ములుగు జిల్లా వాజేడు మండలం జంగాలపల్లి మినీ గురుకులం పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ అత్యాధునిక విద్యకు బాటలు వేస్తున్న పాఠశాలగా మినీ గురుకులం ముందుకు వెళుతుందని ఈ పాఠశాలలో 2025-2026 విద్యసంవత్సరానికి అడ్మిషన్స్ జరుగుతున్నాయి.అర్హత గల విద్యార్థులు 30 మే 2025 నుండి 06 జూన్ 2025 వరకు మినీ గురుకులం పాఠశాలలో 1 వ తరగతి 30,2 వ తరగతి 15,4 వ తరగతి 1సీట్లు ఖాళీగా ఉన్నాయని దరఖాస్తు కు జాతపరుచుటకు పాస్ ఫొటోస్ 2,విద్యార్థి ఆధార్ కార్డు జిరాక్స్,తల్లిదండ్రుల ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఫోన్ నెంబర్ తో అప్లికేషన్ చేసుకోగలరని ప్రిన్సిపాల్ జె. సుజాత పత్రిక ప్రకటనలో తెలిపారు.

# స్వర్ణగిరి శ్రీ పద్మావతి అమ్మవారికి ఘనంగా కుంకుమార్చన



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శుక్రవారం రోజు ఉదయం సుప్రభాతం సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు , ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు. వేసవి సెలవులు కావడంతో స్వర్ణగిరి దివ్య క్షేత్రానికి భక్తుల తాకిడి మరింత ఎక్కువైనందున భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాట్లు చిన్నపిల్లలకు వృద్ధులకు త్రాగునీటి ఏర్పాట్లు , చలువ పందిళ్ళు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్య కరములచే వందలాది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈరోజు సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామి వారిని మహా మంగళ హారతులను సమర్పించారు..అనంతరం భక్తులు శ్రీవారినీ నయనానందకరంగా దర్శించుకుని ఆనంద పరవశు లైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో , విశేష కుంకుమార్చన సేవను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# జూన్ 7న బక్రీద్ పండుగ ఉన్నందున ఈద్గాల వద్ద మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జూన్ 7 పవిత్ర బక్రీద్ పండుగ ఉన్నందున ఈద్గాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టరు హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. శుక్రవారం రోజు మినీ మీటింగ్ హాలులో బక్రీద్ పండుగ పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించబడింది.ముందుగా మత పెద్దలు చేసిన సూచనలు , సలహాలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయం తో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. నమాజ్ వేళలో కరెంటు ఉండేలా చూడాలన్నారు. కరెంట్ , మంచినీరు వంటి మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. మసీదుల వద్ద పటిష్టమైన పారిశధ్య చర్యలు చేపట్టాలని , చెత్త బండ్లు అందుబాటులో ఉంచాలని , చెడు వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంటింటికి వేస్టేజ్ కవర్లు పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంచినీరు సౌకర్యం కల్పించాలని , వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని , విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని , ముఖ్యంగా ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. వార్డులలో మంచినీరు సమయానికి వచ్చేలా చూడాలన్నారు. మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పశువులను తరలించడానికి , వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అందుబాటులో ఉండాలని ఫిర్యాదులు వచ్చిన వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి శాంతి భద్రతల సమస్యలు పరిష్కరించాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద రెవెన్యూ పోలీస్ వెటర్నరీ అధికారులు నిరంతరంయంగా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఎలాంటి అవాంఛనీ య సంఘటన జరగకుండా , సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగకు జరుపుకోవాలని తెలిపారు. పండగ దృష్టిలో పెట్టు కొని అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈద్గాల వద్ద మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్యశాఖ అధికారిని ఆదేశించారు. మతసామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ అక్షాంశ్ యాదవ్ మాట్లాడుతూ పవిత్ర బక్రీద్ పండుగ ఉన్నందున మసీదుల వద్ద అన్ని ఏర్పాట్లు చేస్తామని , బక్రీద్ పండుగ రోజులలో పూర్తి బందోబస్తు ఉంటుందని , ప్రతి రోజు పెట్రోలింగ్ నిర్వహిస్తామని , సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తామని అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో బక్రీద్ పండగను నిర్వహించుకోవాలని అన్నారు. బక్రీద్ పండుగ రోజున మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఏసిపి లక్ష్మీనారాయణ , భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , డిపిఓ సునంద , జిల్లా పశు వైద్య శాఖ అధికారి యాదయ్య , మత పెద్దలు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్




**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి...**
**–హాజరైన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి.**

నేడు సూర్యాపేట ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా (నల్లగొండ , సూర్యాపేట , యాదాద్రి భువనగిరి) సమీక్షా సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య , రోడ్లు భవనాల ఫోటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , వ్యవసాయ శాఖ మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లతో కలసి పాల్గొన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశంలో ఇతర ప్రజా ప్రతి నిధులు మరియు జిల్లా ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ వరి ధాన్యం సేకరణ , వానాకాలం పంటల సన్నాహకాలు , భారీ వర్షాలకు ముందు జాగ్రత్త చర్యలు ఇందిరమ్మ ఇండ్లు , భూ భారతి వంటి అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు.ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు సమర్థంగా వ్యవహరించాలని ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతినిత్యం కృషి చేయాలని ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ప్రజా ప్రతినిధులు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వంసమైన రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**–నిర్లక్ష్యం వహిస్తే రోడ్డు పై బైటాయిస్తానని హెచ్చరిక...**

**జహీరాబాద్, మే 30 (మన వార్తా):** జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్ రావు రోడ్లు భావనాల శాఖ ఏఇ సంధ్య తో కలిసి ధ్వంసమైన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్ల దుస్థితిని చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి అల్గోల్ బైపాస్ రోడ్డును ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా జహీరాబాద్ నుండి భరత్ నగర్, అల్గోల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయమై ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని మాణిక్ రావు ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆర్ అండ్ బి ఈఈ, ఎస్ఈ ల పై ఫోన్ లో ఆగ్రహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రోడ్డు సమస్య పరిష్కారానికి 80 లక్షల రూపాయలు మంజూరు చేశామని, కాంట్రాక్టర్ కేవలం బ్రిడ్జ్ మాత్రమే నిర్మించి అప్రోచ్ రోడ్డు నిర్మించకుండా వదిలేశాడని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే అప్రోచ్ రోడ్డు నిర్మించాలని లేని యెడల ధర్నాకు దిగి రోడ్డు పై బైటాయిస్తామని హెచ్చరించారు. రోడ్డు ద్వారా వెళ్లే వాహనదారులు క్షేమంగా వెళ్లే విధంగా తక్షణమే తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే తో పాటు సీనియర్ నాయకులు నామ రవికిరణ్, యాకూబ్, మొహియుద్దీన్, మిథున్ రాజ్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేత..



**శంకరపట్నం:మే30(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలంలోని మొలంగూర్,మెట్పల్లి, తాడికల్ గ్రామాలలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యులు,మాజీ జెడ్పిటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై, ప్రొసిడింగ్ పత్రాలు అందజేసి,ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ మాట్లాడుతూ.. మండలంలోని మిగిలిన గ్రామాలలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేసి ఇండ్లకు ముగ్గులు పోయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో వాహనాల వేలంపాట



**కల్వకుర్తి.మే 30 మనవార్త ప్రతినిధి.**
కల్వకుర్తి పట్టణంలో ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన వాహన వేలం22 వాహనాల వేలం ద్వారా 3.60.495 వేల ఆదాయం కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలోఎక్సైజ్ సీఐ. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అక్రమంగా నాటు సారాయి. నల్ల బెల్లం. రవాణా సమయంలో పట్టుబడిన నాలుగు ఫోర్ వీలర్స్.22 టూ వీలర్స్. ఒకటి త్రీ వీలర్స్. వాహనాలు మొత్తం 27 వేలం నిర్వహించడం ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ అసిస్టెంట్ సూపరిండెంట్ సుధాకర్ గౌడ్. ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి లు మాట్లాడుతూ ఒక ఆటో ట్రాలీ మరియు 21 ద్విచక్ర వాహనాలను వేలం ద్వారా పాల్గొన్న అభ్యర్థులు సొంతం చేసుకున్నారు.మొత్తం 22 వాహనాలను ప్రభుత్వం ఎం.వి.ఐ. 2.30.500 నిర్వహించగా వేలం ద్వారా వాహనాల ధర మరియు సేల్స్ టాక్స్ ద్వారా 3.60.495 తెలంగాణ ఖజానాకు జమ సమకురింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ సుధాకర్ గౌడ్ పాల్గొడం జరిగింది. మరియు కార్యక్రమంలో ఎస్సై వివేక్. సిబ్బంది సిరాజ్. రఘు. మాధవి నరియా. భీమమ్మ. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణా శిబిరం..



**జమ్మికుంట/ హుజూరాబాద్, మే 30(మన వార్త ప్రతినిధి):**
గత నెలరోజులుగా హుజురాబాద్ పురపాలక సంఘ ఆధ్వర్యములో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానములో నిర్వహించిన వేసవి ఉచిత క్రీడా శిక్షణా శిబిరము ముగింపు వేడుకలను శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు.హుజురాబాద్ పురపాలక సంఘ కమిషనర్ కె. సమ్మయ్య ఆధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సాంస్కృతిక బుల్లితెర కళాకారుడు ఆర్. సదానందం హాజరయ్యారు.క్రీడా శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు మరియు అతిథులు వారి అనుభవాలను పంచుకొని, ప్రతి విద్యార్థినీ విద్యార్థులు నేటి సమాజంలో ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలి కాకుండా సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా, శారీరకంగా, మానసికంగా ఉత్సాహవంతులుగా ప్రోత్సహించడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు, ప్రతి సంవత్సరము ఇదేమాదిరిగా మునిసిపాలిటీ , వాకర్స్ అసోసియేషన్ వారు వేసవి క్రీడా శిక్షణా శిభిరములను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమము లో కమిషనర్ కెంసారపు సమ్మయ్య, డాక్టర్ వీణ, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ మరియు సెక్రటరీ, సభ్యులు, హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్, కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్, మున్సిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి , రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జె. శ్రీకాంత్ , ఎండీ. రషీద్ , వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఎవడి పాలు ఎవరి ఖాతాలో ఉద్యమాలు...




**-విత్తు నాటింది ఎవరు..ఫలాలు తింటుంది ఎవరు..**
**-పని చేయనివారు సైతం ఉద్యమకారులుగా ప్రచారం..**
**-నిజమైన ఉద్యమకారులపై కమ్ముకున్న నీలి నీడలు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఎవడి పాలయ్యిందిరో తెలంగాణ. అంటూ గత ప్రభుత్వ వైఫల్యాలపై పాటలు పాడుకున్నాము..ఉద్యమ కారులకు గుర్తింపు లేదంటూ విమర్శల అస్త్రాలు సంధించాం.. వర్తమానంలోకి వస్తే ఎవడి పాలయ్యిందిరో ఉద్యమం..?అంటూ కొత్తగా పాడుకోవలసిన పరిస్థితి..? చెట్టు ఒకరిది..ఫలాలు మరొకరివి..? ఒకరి చెట్టు పేరు చెప్పి మరొకరు కాయలు అమ్ముకునే పరిస్థితి..? అసలు ఏం జరుగుతోంది ఇక్కడ..నిజమైన ఉద్యమకారుడు ఎవరు..? ఎవరి వల్ల తెలంగాణ కల సహకారం అయింది..ప్రస్తుతం ఎవరు తెలంగాణ ఉద్యమకారులుగా చలామణి అవుతున్నారు..? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధాన్ని వెతుక్కుంటూ ముందుకు వెళితే.నాటి ఉద్యమ బాట.తెలంగాణ ఉద్యమంలో మొదట లైన్లో వినిపించే ఉద్యమకారుల పేర్లలో ముఖ్యంగా విద్యార్థులు ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు..మరి వీరంతా ఇప్పుడు ఎక్కడ ఉన్నారు..? ఎక్కడ కనిపిస్తున్నారు. సంక్షేమ సంఘాల పేరుట ఉద్యమకారులు చేపడుతున్న కార్యక్రమాల్లో వీళ్లకు సమాచారం ఉందా..? అసలు వీరిని గుర్తించారా..? అన్న విషయాలు తెలియాల్సి ఉంది. ఉద్యమకారుల ఎంపికలో కూడా రాజకీయాలు తగవని మరికొందరు పత్రికా కార్యాలయాలకు ఫోన్లు చేసి చెబుతున్నారు. విద్యార్థ నాయకులు ఎంతోమంది తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి కొట్లాడిన వారు ఉన్నారు. కర్షక కార్మిక ఉపాధ్యాయ విద్యార్థి సంఘాల నాయకులు ఈ పోరాటాల్లో ముందున్నారు. అసలు ఉద్యమాల్లో కనిపించని వారు కూడా ఇప్పుడు ఉద్యమకారులుగా చలామణి అవుతున్నారు. గత పదేళ్లలో ఎంతోమంది ఉద్యమ కారులు కాని వారు కూడా తెలంగాణ ప్రభుత్వాల్లో పాలుపంచుకొని దర్జాగా కాలం వెళ్లదీశారు. ఇప్పుడు ఉద్యమకారుల సంక్షేమ సంఘం పేరిట చేస్తున్న కార్యక్రమాలు మంచివే అయితే ఎంతమందిని నిజమైన ఉద్యమకారులను గుర్తించారు ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంది.

## ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలి



**-రోజు వారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని ,రోజు వారి కూలీ 600 రూపాయలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలను చేస్తున్నదని ఈ కుట్రలకు వ్యతి రేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడి చట్టాన్ని పరిరక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం , చట్టపరి రక్షణ కోసం వందలాది మంది కార్మికులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా పరిపాలన అధికారి జగన్ కు మెమోరాండం ఇచ్చిన అనంతరం ధర్నాలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు కూలీల సంఖ్య పెరుగుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం బడ్జెట్లో 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉంటే 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. నిధులు తగ్గించడం , పని దినాలు తగ్గించడం , జాబ్ కార్డులు ఇవ్వకపోవడం ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి , ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వాచర్లను , సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని , సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని , అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లు గా ప్రమోషన్ సూచించారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలని , పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని , పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసిన 10,517 మందికి వెంటనే డబ్బులు ఇవ్వాలని , 20 గుంటల లోపు భూమి ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసి 12 వేల రూపాయలు ఇవ్వాలని , ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడు మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు ఉధృతంగా పోరాటాల నిర్వాహణకు సిద్ధం కావాలని యాదగిరి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు , జిల్లా సహాయ కార్యదర్శులు సిర్పంగి స్వామి , గుంటోజు శ్రీనివాస్ చారి , పల్లెర్ల అంజయ్య , కూకుట్ల చొక్కా కుమారి , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ , కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జై రాములు , జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు , ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో మంత్రి శ్రీధర్ బాబు ది కీలక భూమిక



**- మండల అధ్యక్షులు పెద్ది కుమార్...**
**జమ్మికుంట/ ఇల్లందకుంట, మే 30( మన వార్త ప్రతినిధి):**
ఇల్లందకుంట మండల కేంద్రంలో ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇల్లందకుంట మండల పక్షాన శ్రీధర్ బాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఇల్లందకుంట మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి వరకు వివిధ హోదాల్లో బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ఘనత ఆయనదే అని కొనియాడారు.దుద్దిళ్ల శ్రీధర్ బాబు తండ్రి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ స్పీకర్ మరణాంతరం వారి వారసత్వాన్ని అందిపుచ్చుకొని ప్రజానికానికి అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ విధమైన సమస్యలు ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించే నాయకుడు అని అన్నారు.నేడు తెలంగాణలో ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి విశేష కృషిచేసిన గొప్ప వ్యక్తి శ్రీధర్ బాబు, ముఖ్యంగా మానిఫెస్టో ఛైర్మన్ గా తెలంగాణ అన్ని వర్గాల ప్రజలకు సముచిత గౌరవం ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి రాష్ట్రాన్ని, ప్రజలను అభివృద్ధి వైపు నడిపించేందుకు మానిఫెస్టో తయారు చేసి అందించిన ఘనత శ్రీధర్ బాబుకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, మీస రాజయ్య, మ్యాదడ తిరుపతిరెడ్డి, బండి మల్లయ్య, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, భోగం సాయిరాం, మర్రి వీరారెడ్డి, ఆకుల రాము, బొమ్మ శ్రీనివాస్, రెడ్డి సారంగం, భోగం చిరంజీవి, మారపెల్లి వేణు, నారపల్లి వంశీ, మారపల్లి రమేష్, సరిగొమ్ముల సదానందం, రేణుకుంట్ల రవీందర్, తాడే దిలీప్, మనసాని రవి, తోట రాజు, మురహరి రాజు, మూడెడ్ల రమేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొలకెత్తిన విత్తన బస్తాలు చోరీ..

**శంకరపట్నం:మే30(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ వానాకాలం నారుమడికి నాలుగు బస్తాల బిపిటి విత్తనాలు తన వ్యవసాయ బావి వద్ద నానబెట్టాడు. శుక్రవారం నారుమడికి మొలకెత్తిన విత్తనాలు చల్లేందుకు వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తులు మొలకెత్తిన విత్తనం బస్తాలను ఎత్తుకెళ్లారు. మూడు రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన వైనాల వీరయ్యకు చెందిన నాలుగు బస్తాల మొలకెత్తిన విత్తనవడ్ల బస్తాలను దొంగలు ఎత్తుకెళ్లారు.

### అర్జున్ అంబటి హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం పరమపద సోపానం

# భూమ్ భూమ్' సాంగ్‌ను విడుదల




బిగ్‌బాస్ ఫేమ్ అర్జున్ అంబటి హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం పరమపద సోపానం'. ఈ చిత్రంలో జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాను గుడిమిట్ల సువర్ణలత సమర్పణలో ఎస్.ఎస్.మీడియా బ్యానర్‌లో గుడిమిట్ల శివ ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రానికి నాగ శివ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీ నుంచి 'భూమ్ భూమ్' అంటూ సాగే రెండో లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటను గీతా మాధురి ఆలపించారు. రాంబాబు గోశాల సాహిత్యం అందించారు. కాగా.. ఇప్పటికే ఈ సినిమాలోని 'చిన్ని చిన్ని తప్పులేవో' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ప్రమోషన్లలో భాగంగా రెండో పాటను రిలీజ్ చేశారు మేకర్స్. కాగా.. దేవ్ జాండ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ సినిమా జూలై 11న థియేటర్లలో సందడి చేయనుంది. గీతా మాధురి మాట్లాడుతూ.. " పరమపద సోపానంలో 'భూమ్ భూమ్' అనే పాటని పాడాను. నాగ శివ పూరి వద్ద చాలా సినిమాలకు అసోసియేట్‌గా వర్క్ చేశారు. ఇప్పుడు దర్శకుడిగా మారి మనముందుకు 'పరమపద సోపానం'ని తీసుకొస్తున్నారు. ఈ పాటని చాలా ఎంజాయ్ చేస్తూ పాడాను. ఇది మంచి స్వింగ్ ఉన్న పాట. కచ్చితంగా ఈ పాట అందరినీ అలరిస్తుంది. టీం అందరికీ థాంక్స్ అండ్ ఆల్ ది బెస్ట్" అని అన్నారు.

# విజయ్ దేవరకొండకు కాంతారావు అవార్డ్

### 2014 నుంచి 2023 వరకు గద్దర్ అవార్డులు ప్రకటన




తెలుగు చలనచిత్ర పరిశ్రమను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం తొలిసారి గద్దర్ అవార్డులను ప్రకటించింది. 2024లో వచ్చిన సినిమాల్లోని అన్ని కేటగిరీలకు గురువారం అవార్డులను ప్రకటించగా 2014 నుంచి 2023 వరకు వచ్చిన సినిమాలకు బెస్ట్ ఫిలిం అవార్డులను శుక్రవారం ప్రకటించారు. ఈ పదేండ్ల సినిమాలకు సంబంధించి ఏడాదికి మూడు ఉత్తమ చిత్రాల చొప్పున అవార్డులను ప్రకటించారు. సినీ నటుడు, జ్యూరీ చైర్మన్ మురళీ మోహన్, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు అవార్డుల వివరాలను వెల్లడించారు. అలాగే ఆరు స్పెషల్ అవార్డులను ప్రకటించారు. వీటిలో ఎన్టీఆర్ నేషనల్ అవార్డుకు బాలకృష్ణను ఎంపిక చేయగా, కాంతారావు అవార్డుకు నటుడు విజయ దేవర కొండ, పైడి జయరాజ్ అవార్డ్‌కు దర్శకుడు మణిరత్నం, బీఎన్‌రెడ్డి అవార్డుకు దర్శకుడు సుకుమార్, నాగిరెడ్డి–చక్రపాణి అవార్డుకు నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావు, రఘుపతి వెంకయ్య అవార్డుకు రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌లను ప్రకటించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ 'తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం సినిమాలకు అవార్డులు ఆపేసిన సంగతి తెలిసిందే. సినిమాకు సంబంధించిన ప్రతి వ్యక్తి కూడా ప్రభుత్వం నుంచి అవార్డు అందుకోవాలని కోరుకుంటాడు. పదేళ్లుగా మేం ప్రయత్నాలు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు బాధ్యత తీసుకుని గద్దర్ అవార్డులను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఏపీ ప్రభుత్వం కూడా సినీ అవార్డులను ప్రకటిస్తే బాగుంటుంది. అయితే ఒకే సినిమాకు ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలు అవార్డులు ఇవ్వడం మంచిది కాదు. దీనిపై రెండు ప్రభుత్వాలు ఒక అవగాహనకు రావాలి. ఒక ఏడాది తెలంగాణ, మరో ఏడాది ఏపీ ప్రభుత్వాలు పురస్కారాలు ప్రకటించేలా ఆలోచన చేయాలి. తెలుగు సినిమాలకు రెండు రాష్ట్రాలు కావాలి. ఒక రాష్ట్రం ఎక్కువ.. మరో రాష్ట్రం తక్కువ కాదు. సినిమాకు సంబంధించి తెలుగు ప్రేక్షకులంతా ఒకటే. మన సినిమాలు వరల్డ్‌వైడ్‌గా ప్రదర్శితమవుతున్నాయి. తెలుగు సినిమాలను మనకంటే ముందు అమెరికా వాళ్లు చూస్తున్నారు' అని అన్నారు. జూన్ 14న హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈ అవార్డుల ప్రదానోత్సవం జరగనుందని దిల్ రాజు తెలియజేశారు. "నట ప్రపూర్ణ కాంతారావు పేరిట ఈ గౌరవం లభించడం ఆనందంగా ఉంది. నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, జ్యూరీ సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. అలాగే 2016లో పెళ్లి చూపులు చిత్రానికి రెండో ఉత్తమ చిత్రంగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు. ఈ చిత్రానికి నా హృదయంలో ఎల్లప్పుడు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ గౌరవం, ఆనందం నా అభిమానులదే, వారి ప్రేమ నన్ను నడిపిస్తూనే ఉంది. నా ప్రయాణంలో తోడుగా ఉన్న కుటుంబానికి, దర్శకులకు, టీమ్‌కు ధన్యవాదాలు".

# రజాకార్, పుష్ప-2 సినిమాలకు అవార్డులను తిరస్కరించాలి




**–సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు.**

**హనుమకొండ మే30(మనవార్త ప్రతినిధి):**రజాకార్ సినిమాకు, పుష్ప–2 సినిమాలో స్మగ్లర్ పాత్ర పోషించిన అల్లు అర్జున్ కు ఇచ్చిన గద్దర్ అవార్డులను తిరస్కరించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం ముగింపు సమావేశంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను అవమానపరుస్తూ తీసిన రజాకార్ సినిమాకు ఉత్తమ చారిత్రక వారసత్వ సినిమా అవార్డు ఇవ్వడం సిగ్గు చేటైన చర్య అన్నారు. నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిందని, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, జమీందారులకు, జాగిర్దార్లకు వ్యతిరేకంగా భూమి పంచాలని, వెట్టిచాకిరి నుండి విముక్తి కావాలని నినాదంతో, బాంచన్ కాల్మొక్త అనే బానిస బతుకులు పోవాలని సాగిన పోరాటాన్ని హిందువులకు, ముస్లింలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంగా వక్రీకరిస్తూ తీసిన రజాకార్ సినిమాకి ఉత్తమ చారిత్రక వారసత్వ సినిమా అవార్డు రావడం సిగ్గుచేటు అని అన్నారు. అలాగే మూఢనమ్మకాలను అశాస్త్రీయ భావజాలాన్ని పెంపొందిస్తూ వచ్చిన కల్కి సినిమాకి కూడా ఉత్తమ సినిమా అవార్డు రావడం భారత సమాజాన్ని మూఢ విశ్వాసాలవైపు తీసుకెళ్లడమేనని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కు వంతపాడే సినిమాలకి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు ఇవ్వడం ఏంటని విమర్శించారు. ఇలాంటి సినిమాలకు అవార్డుల ప్రకటన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, రాష్ట్ర సమితి సభ్యురాలు మంద సదాలక్ష్మి, ఎన్. అశోక్ స్టాలిన్, డాక్టర్ మార్క శంకర్ నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, కార్యవర్గ సభ్యులు మంచాల రమాదేవి, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, బాషహెూయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, బత్తిని సదానందం, కొట్టెపాక రవి, నకీర్త ఓదెలు, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, వేల్పుల సారంగపాణి, రాజ్ కుమార్, కామెర వెంకట రమణ, యేషబోయిన శ్రీనివాస్, దుప్పటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ....



**–మహిళల కోసమే ఒక తల్లి లాగా మహిళ అభివృద్ధి సహకార సంస్థ పని చేస్తుందన్నారు...**

**హన్మకొండ జిల్లా మే30(మనవార్త ప్రతినిధి):**దుర్గాభాయి మహిళ శిశు వికాస కేంద్రం మడికొండ, ఉమ్మడి వరంగల్ జిల్లా నందు నర్సింగ్ విద్యార్థుల క్యాపింగ్ ఉత్సవము మరియు నర్సింగ్ శిక్షణ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన వారికి మెమో అందజేసే కార్యక్రమానికి రాష్ట్ర మహిళ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మెమోలు అందజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన మహిళ శిశు సంక్షేమ జిల్లా అధికారి జయశ్రీ. అనంతరం రాష్ట్రస్థాయిలో ఉత్తీర్ణులైన ముగ్గురు విద్యార్థులను శాలువాతో సత్కరించి జిల్లా స్థాయి లో ఉత్తీర్ణులైన వారిని అభినందించిన ఎమ్మెల్యే నాగరాజు. తదనంతరం బ్యూటిషన్ కోర్స్ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు, కార్పొరేషన్ చైర్మన్ బండ్లు శోభా రాణి. అదేవిధంగా చైర్మన్ ని జిల్లా అధికారి, ఎం.డి ని ఆర్ జె డి ని ప్రెస్ మిత్రులను పోలీస్ అధికారుల్ని సన్మానించిన ఎమ్మెల్యే నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ. శిక్షణ పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులకు, బ్యూటిషన్ కోర్స్ పూర్తి చేస్తున్న వారికి మెమో లు అందజేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే విధంగా నర్సింగ్ విద్య పూర్తి చేసుకొని రేపు ఆసుపత్రిలో పనిచేసే అప్పుడు చిరునవ్వుతో రోగులను ఆహ్వానించి రోగాన్ని నయం చేసేందుకు కృషి చేయాలన్నారు ప్రసాదించే చేతులకు చేసే చేతులు మిన్న అన్న ఆలోచనతో పని చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ కొత్తలోనే 7 వేల నర్సింగ్ ఉద్యోగాలు పొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రం అందజేశారన్నారు. మీరు కూడా ఇక ఉన్నత స్థాయికి వెళ్లాలని నేను కోరుకుంటున్నాను అన్నారు. అలాగే మహిళా ప్రాంగణంలో ఉన్న రోడ్ల సమస్యను ఏమైనా సమస్యలు ఉంటే అన్నిటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తూ కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. అలాగే నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన కొత్తలో చెప్పాను నా నియోజకవర్గానికి విద్యా, వైద్యం రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని చెప్పానన్నారు అందులో భాగంగానే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు చదివే గురుకుల విద్యాలయాలలో వసతుల కోసం నాణ్యమైన పౌష్టికాహారం అదేవిధంగా విద్యార్థుల కోసం సుమారు 50 వేల రూపాయలు క్రీడా వస్తువులను పంపిణీ చేశానన్నారు. నేను ఒక రోటరీ క్లబ్ మెంబర్ విద్యార్థుల కోసం 15 లక్షల రూపాయల బంక్ బెడ్లను పర్వతగిరి, ఐనవోలు మండలాల కస్తూరి బాలికల పాఠశాలకు అందించానన్నారు. ఇలా ఒక్కొక్కటిగా ప్రభుత్వ




పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం నా పిడిఎఫ్ నిధుల నుంచి సుమారు 2 కోట్ల రూపాయలతో కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించమన్నారు. మీరు కుటుంబాలకు దూరంగా ఉండి శిక్షణ పూర్తి చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు అన్నారు. అలాగే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థి థాంక్స్ టు రేవంత్ అన్న అని సెల్ఫ్ మీ మొబైల్ లో స్టేటస్ పెట్టుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి చంద్రకాంత్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారి జయశ్రీ, ఆర్జెడి ఝాన్సీ, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పంటలకు మద్దతు ధర ప్రకటించిన నరేంద్ర మోడీకి పాలాభిషేకం



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం , కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు తాడూరి బాలశంకర్ ఆధ్వర్యంలో రైతులకు వివిధ పంటలకు మద్దతు ధర ప్రకటించినందుకు (వరి , గోధుమలు , కందులు , సజ్జలు , రాగులు , జొన్నలు , మొక్క జొన్నలు , పెసలుశ, శనగలు , వేరుశెనగలు , పొద్దు తిరుగుడు , సోయాబీన్ , పత్తి , మల్లండి , నగర్ సీడ్ ) మొదలగు వాటికి మద్దతు ధర పెంచడం జరిగిందని , దీనికి గాను రైతులు హర్షం వ్యక్తం చేస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మరియు కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో రైతుల సంక్షేమం కోసం యూరియా , డి ఏ పి సబ్సిడీ ద్వారా రైతులకు అందజేస్తూ అదే విధంగా రైతులు వారు వేసి నటువంటి పంటలకు ఎలాంటి నష్టం వచ్చిన ఫసల్ బీమా అందజేస్తున్నారని , అదేవిధంగా రైతుల పక్షపాతి అయినటువంటి నరేంద్ర మోడీ పాలనలో రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధర పెంచి ఇవ్వడం జరుగుతుందని రైతుల తరపున , తెలంగాణ ప్రజల తరపున నరేంద్ర మోడీకి ధన్య వాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మండల పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.